# Phone call between Prime Minister and His Excellency Samdech Akka Moha Sena Padei Techo Hun Sen, Prime Minister of Cambodia

June 10, 2020

# ప్రధాన మంత్రి మరియు కాంబోడియా ప్రధాన మంత్రి గౌరవనీయ సాందేచ్ అకా మోహాసేన పడేయ్ టెచో హున్ సేన్ మధ్య ఫోన్ కాల్

జూన్ 10, 2020

కాంబోడియా ప్రధాన మంత్రి గౌరవనీయ సాందేచ్ అకా మోహాసేన పడేయ్ టెచో హున్ సేన్‌తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేడు ఫోన్‌లో సంభాషించారు.

కోవిడ్-19 మహమ్మారి గురించి ఇరు నేతలు చర్చించారు. తమ దేశాల్లోని పరస్పర ప్రవాసులకు సహాయం అలాగే వారిని తరలించే విషయంలో ప్రస్తుత సహకారాన్ని కొనసాగించాలని వారు అంగీకరించారు.

‘ఆసియాన్’లో ముఖ్య సభ్య దేశం, భారత్‌తో నాగరికత మరియు సాంస్కృతిక భాగస్వామ్య బంధం కలిగిన కాంబోడియాతో తమ సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు భారత్ కట్టుబడి ఉందన్న విషయాన్ని ప్రధాన మంత్రి వ్యక్తపరిచారు.

ఐటీఈసీ పథకం మరియు మెకాంగ్-గంగా సహకార కార్యాచరణ కింద తక్షణ ప్రభావం ఉండే ప్రాజెక్టుల కింద సామర్థ్యాన్ని నెలకొల్పే ప్రోగ్రామ్‌లు సహా ఇరు దేశాల మధ్య పటిష్టమైన అభివృద్ధి భాగస్వామ్యాన్ని నేతలు సమీక్షించారు.

భారత్‌తో కాంబోడియాకు ముడిపడి ఉన్న సంబంధాల ప్రాముఖ్యతను కాంబోడియా పీఎం ఉద్ఘాటించారు. ఈ సెంటిమెంట్‌ను ప్రధాన మంత్రి కూడా పరస్పరం వ్యక్తం చేశారు అలాగే భారత్ అనుసరిస్తున్న యాక్ట్ ఈస్ట్ పాలసీలో కాంబోడియా విలువైన పాత్రను ఆయన నొక్కిచెప్పారు.

**న్యూఢిల్లీ**
**జూన్ 10, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.